



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 పేజీలు 13

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్( ఏప్రిల్ 24) : రైతు సంక్షమమే ప్రభుత్వ లక్ష్యం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొందుర్గు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రైతు రాజ్యం, వరి ధాన్యనికి మద్దతు ధర కల్పించిందని వివరించారు. రైతులు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలు ఒక్కోక్కటి నెరవేరుస్తుందని బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండంగా ఉంటుందని అన్నారు. రైతులు పండించిన వరి పంటకు సన్నరకం వడ్లకు రూ. 2320 మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్‌గా ఇవ్వడం జరుగుతుందని ఆయన సూచించారు. అదేవిధంగా తంగెళ్ళపల్లి గ్రామంలో 11కేవి విద్యుత్‌పోల్‌సెట్ చేయడానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడి రాజరత్నం, ఏఓ సురేష్‌రెడ్డి, ఎమ్మార్వో రమేష్‌కుమారన్, పిఏసిఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, మహమూద్ షరీఫ్, షాద్‌నగర్ మార్కెట్ కమీటి వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మహమ్మద్ ఇబ్రహిం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు బ్యాగరి రవీందర్,పురుషోత్తమ్‌రెడ్డి, జితేందర్ రెడ్డి,ఫయీమ్, గోవర్ధన్‌గౌడ్, మల్లేష్ గౌడ్ ,కొందుర్గు కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు నాగులపల్లి శివకుమార్ తదితరులు పాల్గోన్నారు.

## వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలు

- వైద్య వృత్తి పవిత్రమైనది
- పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి
- స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్
- వైద్యులు దైవంతో సమానం
- ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 24) ః వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని, పోటీతత్వాన్ని ఎదుర్కొనేందుకు ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. డా.పట్నం మహేందర్‌రెడ్డి వైద్యకళాశాల మొదటి స్నాతకోత్సవం గురువారం మల్కాపూర్ స్టేజీ సమీపంలో పద్మావతి కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాళోజి నారాయణరావు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పీవీ నందకుమార్‌రెడ్డి, పద్మభూషణ్, శాంత బయోటెక్ పౌండరీ కెఐ వరప్రసాద్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్‌విప్, కళాశాల చైర్మెన్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎస్ఆర్ గ్రూప్ చైర్మెన్ ఏ.వర్ధారెడ్డిలతో కలిసి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి స్పీకర్ ప్రసంగిస్తూ.... వైద్య వృత్తి పవిత్రమైనదని, కనిపించే దేవుడు వైద్యుడని, సమాజంలో అత్యంత గౌరవం లభించేంది వైద్యులకే అన్నారు. దేశంలో వైద్యరంగంలో అపారఅవకాశాలు ఉన్నాయని తెలిపారు. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం ప్రతి వెయ్యి మందికి ఒక డాక్టర్ ఉండాలని సూచించారు. మిగతా 2లో

## ధరణి స్థానంలో భూభారతి తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

- భూభారతి చట్టం రైతులకు చుట్టం
- వందకు వందశాతం రైతులకు మేలు జరుగుతుంది
- తాసిల్దార్ కార్యాలయంలోనే రైతులకు ఉచిత న్యాయ సహాయం ఉంటుంది
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 24)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'భూ భారతి 2025' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని, ఈ చట్టం 100కు వంద శాతం రైతులకు మేలు కోరే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.గురువారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం, మొయినాబాద్ మండ ల్లోని స్టార్ కన్వేషన్ ఫంక్షన్ హాల్‌లో మిగతా 2లో

## తిరుమల హిల్స్‌లో ప్రజాభిప్రాయ సేకరణ



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24)ః బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని గురువారం తిరుమల హిల్స్‌లోని రోడ్ నెంబర్ 1,2 మరియు 3లోని సందర్శించి స్థానికులను సమ స్యలను అడిగి తెలుసుకున్నారు.



మిగతా 2లో

# ధరణి స్థానంలో భూభారతి తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం



**మొదటిపేజీ తరువాయి...** భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ప్రధానగం భూ భారతిలో కీలక అంశాలగురించి మాట్లాడుతూ.. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు-భూ భారతి వచ్చిందని. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఇస్తూ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ విధానం భూ భారతి చట్టంలో అందుబాటులోకో తెచ్చారన్నారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైన ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్స్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం అధికారులకు అందింది అన్నారు. అంతే కాకుండా భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యతులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మ్యుటేషన్ ఫీస్ క్రింద ఎకరాకు 2500 రూపాయలు ఉంటుందన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు, వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని,భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహణ చేసి, ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.



చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం 20250భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. భూమి, భూ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఏద్దైనా కొత్త చట్టం వచ్చినప్పుడు అందులోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉంటుందని తెలిపారు. ధరణి చట్టంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మేధావులతో చర్చించి పటిష్ట భూ భారతి తీసుకొచ్చినట్లు చెప్పారు. భూ రిజిస్ట్రేషన్ సమయంలో క్షేత్రస్థాయిలో సర్వేచేసి నాలుగు దిక్కుల హద్దులు నిర్ణయించుకొని పట్టాదారు పాసు పుస్తకంలో భూమి వివరాలతో పాటు పటం ముద్రిస్తారని.. దీంతో భవిష్యత్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదని వివరించారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సక్సెషన్ సమయంలో తప్పు జరిగినట్లు భావిస్తే ఆర్డీఓకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆర్డీఓస్థాయిలో కూడా తప్పు జరిగితే కలెక్టర్కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు.

సమావేశానికి ముందర చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ, మొయినాబాద్ తాసిల్దార్ గౌతమ్ కుమార్ లు భూభారతి కొత్త ఆర్వో ఆర్ చట్టం పై వేరు వేరు పవర్ పాయింట్ ప్రజెంట్ చేశారు. చట్టం లో తీసుకొచ్చిన చట్టాల గురించి ప్రత్యేకంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి పిఎసిఎస్సి చైర్మన్ చంద్రారెడ్డి మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి మాజీ ఎంపీటీసీ బట్టు మల్లేష్ టిపిసిసి సభ్యులు దర్శన్ తాసిల్దార్ వినోద్ కుమార్, ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి , కిసాన్ సంగ్ అధ్యక్షులు మాధవ రెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , రైతు సంఘాల నాయకులు తదితరులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలు

**మొదటిపేజీ తరువాయి...** గతంలో ఏదైన పెద్ద రోగం వస్తే ట్రిట్‌మెంట్‌కు అమెరికాకు వెళ్లేవారని, ప్రస్తుతం మనదేశంలో ఆధునాతన పరికరాలతో అంతర్జాతీయ స్థాయిలో ఆసుపత్రులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో కూడా వరల్డ్ క్లాస్ ఆసుపత్రులు ఉన్నాయని, ఇతర దేశాల నుంచి చికిత్స కోసం వస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు విద్యార్థులు పుస్తకాలతో నేర్చుకున్నారని, ఇకముందు వైద్యులుగా ప్రాక్టికల్స్‌గా పనిచేయాల్సి ఉంటుందన్నారు. మంచి హస్తవాసి అని పేరున్న వైద్యులను వెతుకుంటూ పేషెంట్లు వస్తారన్నారు. ఇతర రంగాలకంటే భిన్నమైనది వైద్య వృత్తి అని, ఆదాయం మీదకంటే సేవాగుణం ఎక్కువగా ఉండాలని సూచించారు. రోగులకు సేవాభావంతో వైద్యం చేయాలని సూచించారు. ధైర్యం చెప్పడంతోనే సగం జబ్బులు తగ్గిపోతాయన్నారు. మీ దగ్గర చికిత్స తీసుకుని ఆరోగ్యవంతుడైన పేషెంట్ మీమ్మల్ని ఎప్పటికి మర్చిపోడన్నారు. ప్రతి రంగంలో పోటీ వాతావరణం ఉన్నట్లే వైద్యరంగంలో పోటీ ఉంటుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వైద్యఆరోగ్యాన్ని రంగానికి అధిక ప్రాముఖ్యత ఇస్తుందని, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ పేదలకు మెరుగైన సేవలందించడానికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో 12వేల393కోట్లు కేటాయించిందన్నారు. పేదలకు ఉచితంగా కార్పోరేట్ వైద్యం అందించడానికి అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని 5లక్షల నుంచి 10లక్షలకు పెంచిందన్నారు. కొత్తగా 8ప్రభుత్వ మెడికల్ కళాశాలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 4090కి పెరిగిందన్నారు. కొత్తగా 16నర్సింగ్ కళాశాల, సీట్ల సంఖ్య 1400 నుంచి 2360కి పెరిగిందన్నారు. కొత్తగా 28పారామెడికల్ కళాశాలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రూ.2700కోట్లతో ఉస్మానియా ఆసుపత్రికి నూతన భవనాన్ని నిర్మిస్తున్నారన్నారు. ప్రతి జిల్లాకు సెంట్రల్ మెడిసినల్ స్టోర్ ఏర్పాటు చేసిందన్నారు. మహేందర్‌రెడ్డి రాజకీయాల్లో ఉంటూ ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవలందించడంతో పాటు మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి డాక్టర్లను తయారు చేస్తున్నారన్నారు. ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్న విద్యార్థులు వైద్యవృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.

## వైద్యులు దైవంతో సమానం : ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి




వైద్యులు దైవంతో సమానమని, దేవుడు జన్మనిస్తే వైద్యులు ప్రాణాలను కాపాడుతారని ప్రభుత్వ చీఫ్‌విప్, కళాశాల చైర్మన్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. కరోనాలాంటి మహామ్మారి సమయంలో భారతీయ వైద్యులు ప్రపంచ ప్రజల ప్రాణాలను కాపాడారని అన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుని ధన్వంతరి వారసులుగా ఎదగాలని సూచించారు. పీజీలు, పీహెచ్‌డీలు చేసి పేద ప్రజలకు సేవ చేయాలన్నారు. పరిశోధనలు చేసి ప్రజాసేవ చేయాలని సూచించారు. 132మందికి పట్టాలను అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. వైద్య కళాశాలను యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాల డైరెక్టర్ డా.తిరుపతిరెడ్డి, కార్యదర్శి ఏ.సంతోష్‌రెడ్డి, డీన్ పీవీ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ జోయరాణి, మెడికల్ సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి, కళాశాల పీఆర్‌వో వినోద్‌రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తిరుమల హిల్స్‌లో ప్రజాభిప్రాయ సేకరణ

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రోడ్ నెంబర్ 2లో దాదాపు రెండు మూడు సంవత్సరాల క్రితం రోడ్డుని తొవ్వి తిరిగి రోడ్డుని నిర్మించలేదని, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదన్నారు. గోల్డెన్ టెంపుల్ జంక్షన్ నుండి ఒక వైపు మాత్రమేపెద్ద డ్రైనేజి లైన్ వేయడం జరిగిందని ఇక రెండవ వైపు పాతకాలం నాటి చిన్న సైజు పైపులు ఉన్న కారణంగా నీరు నిలుస్తున్నదని కావున రోడ్‌నెంబర్ 2 దగ్గర డ్రైనేజి వ్యవస్థను అభివృద్ధి చేయాలని అన్నారు. రోడ్ నెంబర్ 2,1కూడలిలో ఎలక్ట్రికల్ స్తంభం ఒక వైపు వంగడం వలన ఎల్టి లైన్ వైర్లు పూర్తిగా కిందకు వేలాడుతున్నాయని ఎలక్ట్రిసిటి వారు స్పందించి సరిచేయాలని కొరారు. అంతే కాకుండా ఖాళీ స్థలంలో చెత్తా చెదారం వేస్తున్న కార ణంగా పాములు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాటు వీధికుక్కల బెడద, సిసిరోడ్లు, వాటర్ ట్యాంకర్లు,మంచి నీటి సమస్యలు ఉన్నాయని తెలుపగా సమస్యలను వెంటనే సంబందిత అధికారులను పరిష్కరించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, బుద్దొలు బాబు, ఉపేంద్రనాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, సంఘం శ్రీకాంత్, కిరణ్‌యాలల, సుమనళిని, చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్:25): మండల కేంద్రము లో గురువారం నాడు వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం చే యడనికి ముఖయఅతిథిగా సింగిల్ విండో చైర్మెన్ చిట్టెం దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివెంద్రం పల్లి రాజు ఆధ్వర్యములో చైర్మెన్ చిట్టెం దామోదర్ రెడ్డి, రాజు, కృష్ణారెడ్డి లు ఎమ్మెల్యే శంకర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేశారు. రాజు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సన్న వడ్లపై ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రని ఆయన అన్నారు. రాష్ట్రం లో నీ రైతులు పండించిన సన్న ఒడ్లకు మద్దతు ధర తో పాటు, ప్రతి కింటలుకు 500. రూపాయలు బోనస్ గా ఇస్తున్నామని ఆయన తెలిపారు. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం. రైతన్నల కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో పథకాలు అమలు చేయాలని పట్టుదలతో ముందుకు ఉన్నాడు. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో కో ఆపరేటివ్ సి ఇ ఓ మహిముదు, బోయ రామచంద్రయ్య, రామకృష్ణ, అమృతం దామోదర్, మాజీ ఎం పి టి సి, సత్యనారాయణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్, పురుషో తం రెడ్డి, భాస్కర్. రాపోలు బాల్ రాజు తదతరులు

# భారత రాష్ట్ర సమితి రజితోత్సవ సభ చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 24):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారత రాష్ట్ర సమితి పార్టీ స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న రజితోత్సవ సభ ఈనెల 27వ తేదీ వరంగల్ లోని ఎలుకతుర్తిలో జరుగుతుందని ఈ సభను పురస్కరించుకొని చలో వరంగల్ పోస్టర్ని పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సభను ఘనంగా విజయవంతం చేయాలని కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రముఖులు అర్కల భూపాల్ రెడ్డి, దిండు భూమేష్ గౌడ్, శీను నాయక్, దీప్లా చౌహన్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, రజక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాలరాజు, యాదిరెడ్డి, సిద్దాల బీరప్ప, మదారి రమేష్, యాదగిరి చారి, మోహన్ నాయక్,అర్జున్ జంగయ్య సుదర్శన్ సుర్విలత శేఖర్ గౌడ్, సింగం రాజు సాలయ్య సాయి హాపీ రామ్ పవన్ జగాల్ రెడ్డి తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# హస్తంలో కల్లోలం....!

- బషీరాబాద్ కాంగ్రెస్ పార్టీలో విభేధాలు
- మైల్వార్‌లో పురుగుల మందు సేవించిన నేత
- పార్టీ సమావేశంలో మాట్లాడనివ్వలేదని మనస్థాపం
- మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ తరలింపు



**బషీరాబాద్,మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 24):**

తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలంలోని కాంగ్రెస్ పార్టీలో విభేధాలు. బహిర్గతమయ్యాయి. అధికార పార్టీలోని కొందరి నేతల వల్ల మనస్థాపం చెందిన ఓ నేత పురుగుల మందు సేవించినట్లు బాధిత కుటుంభీకులు తెలిపారు. గురువారం బషీరాబాద్ మండలంలో ఎమ్మెల్యే పర్యటన తరువాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం.వివరాల్లోకి వెళితే.. బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామానికి చెందిన బిచ్చిరెడ్డి గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి పార్టీలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ నేతలతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. గత కొన్ని రోజులుగా గ్రామానికి చెందిన వ్యక్తితో పాటు మండలంలో కీలక నేతగా ఉన్న మరొకరు తన ఎదుగుదలకు అడ్డం పడుతున్నట్లు బిచ్చిరెడ్డి విమర్శించారు. గురువారం మండలంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పర్యటించారు. గ్రామంలో కూడా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బుచ్చిరెడ్డి కూడా హాజరై మాట్లాడారు.ఎమ్మెల్యే సమక్షంలో మాట్లాడుతుండగా ఓ నేత అడ్డం చెబుతూ తానే మైకులో మాట్లాడడం ప్రారంభించారు. దీంతో బెచ్చిరెడ్డి మనస్థాపం చెందారు. సమావేశం తరువాత ఇంటికి వెళ్లి పురుగుల మందు సేవించారు. గమనించిన కుటుంభీకులు తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ తరలించారు. ఈక్రమంలో బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో సీసీ రోడ్లు వేయించే విషయంలో గ్రామానికి చెందిన సతీష్, బుచ్చిరెడ్డిల మద్య వాగ్వివాదం జరిగినట్లు తెలిపారు. సతీష్ అనే వ్యక్తితో పాటు అధికార పార్టీకి చెందిన అజయ్ ప్రసాద్ వల్లే బుచ్చిరెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఆరోపించారు. ఈ సంఘటన బషీరాబాద్ మండలంలో కలకలం రేపింది. కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

## దశాబ్దాల రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం....

- నాగారం,రుద్రారం ప్రజల కళ నేరవేర్చిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- రోడ్డు విస్తరణ పనులకు 55 కోట్లతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బుయ్యని

**యాలాల్, మేజర్ న్యూస్ :(ఏప్రిల్ 24):**



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

దశాబ్దాల రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు.మండల పరిధిలోని జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం కమాన్ బండమీదిపల్లి నుండి పగిడిపల్లి,సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నాగారం రుద్రారం,రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు డబుల్ రోడ్డు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలం పరిధిలోని నీళ్ళపల్లి,మైల్వార్ గ్రామం వరకు ఎస్డిఎఫ్ నిధుల ద్వారా రూ.55 కోట్లతో మైల్వార్ వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులు,అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,ఈ కార్యక్రమం తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి,యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,అమృతప్ప,హన్మంత్ ముదిరాజ్, కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షులు వీరిశం, జుంటుపల్లి విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో భూ భారతి చట్టం"పై అవగాహన సదస్సులో జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్యనాయక్,

### భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**యాలాల మేజర్ న్యూస్: (ఏప్రిల్ 24 )**

రాష్ట్ర ప్ర భుత్వం ప్రజల దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్క రించేందుకే విప్లవాత్మకమైన భూ భారతి చట్టం రూ పొందించిందని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గోనేగారి శ్రీనివాస్ (చిన్న), రాజు,ఉదయ్ భాస్కర్ రెడ్డి, మొగులయ్య,బీసీ సెల్ అధ్యక్షులు అమృతయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమప్ప సంగెం హన్మంతు,జెక్కేపల్లి మహిపాల్ కార్యకర్తలు,నాయకులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు,




## రైతాంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)**

అంతారం, పుట్టపహాడ్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అంతారం, పుట్టాపహాడ్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500 రూపాయలు బోనస్ ఇస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో బక్కారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్ మండల

## పోగొట్టుకున్న మొబైల్ అందజేత..

### ఎస్ఐ అన్వేష్ రెడ్డి




**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)**

కుల్కచర్ల మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో గండేడ్ మండలానికి చెందిన గౌరయ్య అనే వ్యక్తి కుల్కచర్ల మండలం పరిధిలో ఫోన్‌ను పోగొట్టుకోగా పోలీసులు కనిపెట్టి గురువారం స్థానిక ఎస్ఐ అన్వేష్ రెడ్డి చేతుల మీదుగా బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ... మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి ఆధార్‌కార్డు, ఫోన్ ఐఎంఈఐ నంబర్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెబ్‌సైట్‌లోకి లాగినై అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. పోర్టల్ ద్వారా మొబైల్ బ్లాక్ చేసి సిమ్‌కార్డులు మార్చిన వెంటనే ట్రేస్ చేసి సమాచారం అందించడంతో వారి వివరాలను తెలుసుకుని ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరంలో 36 ఫోన్లు పోగొట్టుకుపోయినట్లు ఫిర్యాదు రాగా ఇప్పటివరకు 16 ఫోన్లు గుర్తించి బాధితులకు అందించినట్లు చెప్పారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్‌లు చోరీకి గురైతే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ రాఘవేందర్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇంటికి వెళ్లి పరిశీలన చేసిన గ్రామ కార్యదర్శి శోభ రాణి

**షామీర్పేట్ ,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):**



మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఇందిరమ్మ ఇండ్ల వచ్చినవారికి గ్రామ సెక్రెటరీ శోభారాణి గురువారం ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుంది అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ విలేజ్ ప్రెసిడెంట్ కటికల గోపి, బండి జగన్నాథం కటికల వైద్యనాథ్, కీసర నరసింహులు, పాల్గొన్నారు.

# భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యం : డిఆర్‌డివో పీడి శ్రీలత

- చిత్తాపూర్ గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర ప్రారంభం
- పాల్గొన్న డిఆర్‌డివో సీఈవో రంగారావు
- పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24) : వాన నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంచడమే వాటర్ షెడ్ పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత అన్నారు. గురువారం మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర ప్రారంభం, జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జీవనోపాధుల కింద నెలకొల్పిన పలు యూనిట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ.. రాబోయే తరాల వారికి సురక్షిత మంచినీటిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మొక్కలు నాటి ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి నీటిని ఇంకించే పద్ధతిని అలవాటు చేసుకోవాలన్నారు. ప్రజలు కూడా ఇంటి వద్ద నీటిని పొదుపుగా వాడాలన్నారు. నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని పిలుపునిస్తూ ఈ సందర్భంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. నీటి సంరక్షణపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక పలువురిని ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో



డిఆర్‌డివో సీఈవో రంగారావు, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, ఏవో నర్సింహ, ఏడిఏ సుజాత, ఎంపిడివో బాలశంకర్, మండల వ్యవసాయ అధికారి కృష్ణమోహన్, ఎంపివో ఉమారాణి, పిఏసిఎస్ డైరెక్టర్ వింజమూరి రాంరెడ్డి, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, మాజీ సర్పంచ్ బొడ్డు నాగరాజు గౌడ్, ఏపివో వీరాంజనేయులు, ఇసి విమల, టిఏలు శేఖర్, యాదయ్య, కోటేశ్వర్, వాటర్ షెడ్ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవ మరువలేనిది

★ పారిశుధ్య కార్మికులను సన్మానించిన కౌన్సిలర్ పల్లపు శంకర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):జల్ పల్లి మున్సిపాలిటీ పరిశుభ్రతకు కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరవలేనిదని జల్ పల్లి మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్ అన్నారు. ఈ మేరకు గురువారం పల్లపు శంకర్ కుటుంబ సభ్యుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ. అనునిత్యం శ్రీరామ కాలనీ పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపడుతూ, కాలనీని పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల సేవలను ప్రజలు గుర్తించాలని కోరారు. వారి సేవలను ప్రజలు గుర్తించి, కార్మికులను అభినందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లపు శంకర్ కుటుంబ సభ్యులు, పల్లపు కృష్ణ, పల్లపు భీమయ్య, మున్సిపల్ జిహెచ్ఎంసి సూపర్వైజర్ కుమార్, మారుతి, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## 72 వ రాజ్యాంగ సవరణ హక్కులు స్థానిక సంస్థలకు కల్పించాలి

– సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 24):రాష్ట్ర స్థానిక పాలనా వ్యవహారాలను సమర్థవంతగా నిర్వహించడంలో స్థానిక సంస్థలు కీలకంగా వ్యవహరిస్తాయని కడ్తాల్ మాజీ సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మి నర్సింహ్మారెడ్డి అన్నారు. 72 వ రాజ్యాంగ సవరణ హక్కులు స్థానిక సంస్థలకు కల్పించాలిసన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జాతీయ పంచాయతిరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కడ్తాల్ గ్రామపంచాయతి కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక గ్రామ సభలో మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మినర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న గ్రామాలలో సమస్యలను పరిష్కరిస్తున్న ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి లాలయ్య, కార్యదర్శి అల్లాజి, ఎన్ఐఆర్‌డిపిఆర్ ప్రతినిధి నిధిసింగ్‌లను ఆయన శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో లక్ష్మినర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ 72 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పొందుపరిచిన హక్కులు స్థానిక సంస్థలకు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు భిక్షపతి, దోనాదుల మహేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు వెంకటయ్యగౌడ్, నాయకులు చందోజీ, రమేష్, రవి, శ్రీశైలం, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలు, విశిష్టతను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిది

- నేడు మాడ్గులలో జై బాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 24): కేంద్రంలోని నరేంద్రమోది సర్కార్ అవలంభిస్తున్న నియంతృత్వ విధానాలతో భారత రాజ్యాంగ విలువలు, విశిష్టత కనుమ రుగయ్యే ప్రవ మాద వ ుున్నందు ున ఆలిండియా కాంగ్రెస్ కమిటి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీం, జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 9గంటలకు మాడ్గుల మండల కేంద్రంలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుతుందని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమ వివరాలు వెల్లడిస్తూ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించిన అనంతరం మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ శ్రేణుల ర్యాలీ ఉంటుందని తెలిపారు. తదనంతరం మాడ్గుల రైతువేదికలో మండలంలోని వివిధ గ్రామాల 55మంది ఎస్టీ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన బోర్‌మోటార్లు పంపిణీ చేయడంతో పాటు వివిధ గ్రామాల బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరుచేసిన చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా ఫంపిణీ చేయడం జరుగుతుందని ఏఎమ్‌సి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి వెల్లడించారు. అదే విధంగా ఉదయం 11 గంటలకు మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో భూసమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న భూభారతి (ఆర్‌ఓఆర్) చట్టంపై అవగాహన కార్యక్రమం ఉంటుందని, తహసీల్దార్ వినయ్ సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ఈ అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ, ఇతర అధికారులు హాజరవుతున్నట్లు బికెఆర్ వివరించారు. ఆయా కార్యక్రమాలకు మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు, అన్ని గ్రామాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు

- నేటి యువతరానికి ఇంద్రార్చిత ఆదర్శం
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 24): చదువుతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లబిస్తుందని, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాదించిన నాడు కన్న తల్లి తండ్రులతో పాటు పుట్టిన ఊరు గర్విస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. యూపిఎస్సి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకు సాదించిన పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న యువతి ఇంద్రార్చిత ను గురువారం ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ముందుగా ఇంద్రార్చిత తల్లి తండ్రులైన మమత రాఘవేందర్ రావులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో యువతరానికి ఇంద్రార్చిత ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సివిల్స్ పరీక్షల్లో వరుసగా పట్టువదలకుండా ప్రయత్నాలు చేస్తూ ఏమాత్రం ఆత్మవిశ్వాసం కోల్పేకుండా శ్రద్దతో చదివి విజయం సాదించడం ఎంతో గొప్ప విషయమన్నారు. కీర్తి శేషులు మంజుశ్రీ నారాయణరావు వ్యాపార నిమిత్తం షాద్‌నగర్ ప్రాంతానికి వచ్చారన్నారు. వారి కుమారులు స్థానిక ప్రజలతో చాలా మమేకమైపోయారన్నారు. నారాయణరావు మనవరాలు సివిల్స్‌లో ర్యాంకు సాదించినందుకు షాద్‌నగర్ ప్రజలు సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉన్నత విద్య చదువుకోసం అందరికీ ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. విదేశి విద్య చదువుకునే పేదలకు అండగా నిలుస్తుందన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకున్నారని ఆయన విమర్శించారు. చదువులకు ప్రాముఖ్యత అందిస్తూ మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామన్నారు. భవిష్యత్తులో ఇంద్రార్చిత మరింత ఉన్నతి సాదించి, పేద విద్యార్థుల చదువుకు తన వంతుగా కృషిచేయాలని కోరారు. అనంతరం సివిల్స్ ర్యాంకర్ ఇంద్రార్చిత మాట్లాడుతూ యూపిఎస్సీలో



రెండు సార్లు ఇంటర్వ్యూ వరకు వచ్చానని, చివరగా ఆరవ సారి సివిల్స్‌లో ర్యాంకు సాదించడం సంతోషంగా ఉందన్నారు. తన కుటుంబ నేపద్యం వ్యాపారం అయినప్పటికి తాను సివిల్స్‌లో పట్టు సాదించాలనే లక్ష్యంతో ముందుకు పోయానన్నారు. తనకు మద్దతుగా నిలిచిన కుటుంబసభ్యులకు, స్నేహితులకు ఆమె ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. మెరుగైన సమాజం కోసం తనవంతు సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రార్చిత కుటుంబ సభ్యులు ఇంద్రజిత్, ఇంద్రాక్షిత, ప్రశాంత్, నరసింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, పట్టణ పార్టీ అద్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకులు రఘు నాయక్, అగ్గనూరి బస్వం అప్ప, మురళిమోహన్ అప్పి, విజయ్‌కుమార్ రెడ్డి, ఇబ్రాహిం, శ్రీశైలం గౌడ్, జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, పెంటయ్య, మాధవులు, రాజు నాయక్, యువజన కాంగ్రెస్ నేత రాజేష్ గౌడ్, జాంగారి రవి,నల్లమోని శ్రీధర్, ఖధీర్, ఖభీర్, గోపాల్ నాయక్, నడికూడ యాదగిరి యాదవ్, మదురాపూర్ శ్రీనివాస్, జయప్రకాశ్, అర్జున లక్ష్మణ్, కుప్పనూరి ప్రవీణ్, డాకం మనీష్, జగదీశ్, మార్గం రాజేశ్, శ్రీకాంత్, గంగనమోని సత్తయ్య, రోమియో రమేశ్, మహబూబ్, మల్లేష్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో రైతులకు
# మరింత మేలు.....

### రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్, మేజర్ న్యూస్(ఏప్రిల్ 24):** భూమి అంటే ఆదాయాన్ని ఇచ్చే వనరే కాదు అది సమాజంలో ఆత్మ గౌరవాన్ని ఇచ్చేదని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల శ్రేయస్సు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ భారతి చట్టంతో రైతులతో పాటుగా భూములను కొనుగోలు చేసే వారందరికీ మేలు జరుగుతుందన్నారు. కొత్త చట్టం ద్వారా వారసత్వ, ప్రభుత్వ , అటవీ , సాగునీటి శాఖ, అసైన్డ్ భూమి, దేవాదాయశాఖ భూమూల అనేది స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు. భూములు కొనుగోలు చేసే వారు మోసపోకుండా జాగ్రత్తగా ఉంటారని అన్నారు. రైతులకు మేలు చేసే విదంగా క్షేత్ర స్థాయిలో అందరి అభిప్రాయాలను తీసుకుని పకడ్బందీగా భూ భారతి చట్టాన్ని రూపొందించారని ఆయన సూచించారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల ప్రయోజనాలు ముఖ్యంమని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి మంచి ప్రయత్నం లేదు. వ్యాపారస్తులు, దళారులకు కొమ్ముకాసే విదంగా నలుగురు పెద్దలు ఏసీ రూమ్ లో కూర్చోని ధరణి అనే భూతాన్ని రూపొందించాలని ఆయన అన్నారు. వేలాది ఎకరాల దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల భూములను లాక్కున్నారని, ధరణి తో సమస్యలు పెరిగాయని, ఎక్కడ చూసినా చిక్కుముడులతో కూడుకుందని ఆయన అన్నారు. ధరణి కారణంగా ఎంతోమంది రైతులు, కొనుగోలు చేసిన మద్య తరగతి ప్రజలు ఆత్మహత్యలు చేసుకొని దుస్థితికి తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. ధరణి లో ఉన్న లోపాలను గుర్తించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తానని హామీ ఇచ్చి, అన్న మాటకు కట్టుబడి మాటను నిలబెట్టుకుని ఇప్పుడు రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలిపారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు రైతు బిడ్డకు మాత్రమే తెలుస్తుందని ఆయన అన్నారు. భూ భారతి అమలుతో రైతులతో పాటుగా భూమి ఉన్న వారందరికీ మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయని తెలిపారు. అమాయకులైన రైతులు మోసపోకుండా భూ భారతి అండగా ఉంటుందని, భూ భారతితో మీ భూములకు వంద శాతం భద్రత ఉంటుందని ఆయన అన్నారు. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని, మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవాల్సిన అవసరం లేదని ఆయన రైతులకు సూచించారు. భూ భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయని, సామాన్యులకు కూడా అర్థమయ్యే విదంగా సరళంగా డిజైన్ చేయడం జరిగిందని, రెవెన్యూ అధికారులు మీకు అందుబాటులో ఉంటూ సహాయం చేస్తారన్నారు . రెవెన్యూ అధికారులను కోరేది ఒక్కటే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అసలైన పట్టాదారులకే పట్టా పాస్ పుస్తకాలను ఇవ్వాలని సూచించారు. అన్నదాతల మేలు కోసం తెచ్చిన భూ భారతి చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని, దేశ చరిత్రలో మొదటి సారిగా



25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని తెలిపారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నారని ఆయన అన్నారు. సన్న బియ్యం పంపిణీతో రాష్ట్ర ప్రభుత్వం మీద అదనంగా 2 వేల 858 కోట్లు భారం పడినా పేదలు కడుపునిండా అన్నం తింటారనే మానవత్వంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి భూ సమస్యలున్నప్పటికీ కోర్టులను ఆశ్రయించకుండా సమస్యలు పరిష్కరించే వెసులుబాటును భూభారతి చట్టం తీసుకువచ్చిందని అన్నారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి ఈ చట్టం ఎంతగానో దోదపడుతుందని ఆయన అన్నారు. రిజిస్ట్రేషన్, సాదా బైనమా, సీలింగ్, అసైన్మెంట్ , వారసత్వ భూముల పరిష్కారంతోపాటు మార్పులు చేసుకునే అవకాశం భూ భారతి లో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, తహసిల్దార్ లక్ష్మీ నారాయణ, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు....

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):** ప్రభుత్వం పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా సహాయం అందిస్తూ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి కొడంగల్ మండలంలో పలు గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. లబ్ధిదారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రాజేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్, పీఏసీఎస్ చైర్మెన్ కటకం శివ కుమార్ గుప్త, యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ యం.కృష్ణం రాజు, మార్కెట్ కమిటీ చైర్మెన్ అంబయ్య గౌడ్, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు ఎన్.ప్రశాంత్, నయీమ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్ ఖాన్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, ఎస్.సోమశేఖర్, అశ్వక్, దస్తప్ప, సాయిరెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొడంగల్ పట్టణంలోని లాహోటి కాలనీలో పట్టణ ప్రకృతి వనాన్ని సందర్శించారు. పట్టణ ప్రకృతి వనాలు మంచి వాతావరణం, ఆనందకరమైన అనుభవాన్ని అందిస్తాయన్నారు. ఈ వనాలు ప్రజలకు శ్వాస తీసుకోవడానికి, ప్రకృతితో అనుసంధానంలో ఉండటానికి మంచి అవకాశం అన్నారు.

## ఆత్మూర్ లో ఉపాధి పనులను పరిశీలించిన ఎన్ఎల్ఎం బృందం

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24 ):**



పెద్దేముల్ మండల ఆత్మూర్లో ఉపాధి హామి రికార్డులు పరిశీలిస్తున్న ఎన్ఎల్ఎం బృందం

పెద్దేముల్ మండల ఆత్మూర్ గ్రామంలో గురువారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామి పథకం ద్వార గత మూడు సంవత్సరాలుగ చేపట్టిన ఉపాధి పనులను నేషనల్ లేవల్ మానిటరింగ్ (ఎన్ఎల్ఎం) బృందం సభ్యులు పరిశీలించారు. పెద్దేముల్ మండల ఆత్మూర్ గ్రామంలో చేపట్టిన ఉపాధి పనులను క్షేత్రస్థాయి (ఫీల్డ్ లకు వెళ్లి బృందం సభ్యులతో పాటు ఎంపీడీఓ, మండల ఉపాధి హామి అధికారులు వెళ్లి వారికి చేసిన పనులను చూయించారు. ఎన్ఎల్ఎం టీం సభ్యులు ఉపాధి హామి కూలీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఉపాధి హామి పథకం ద్వార చేపట్టిన ప్రాంతాలల్లో పనుల పట్టికలను సక్రమంగా లేక పోవడంతో వారు అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్, టీం లీడర్లు వివేక్ రాజ్ ఆశీశ్, సాయి విశ్వ, ఏపీడీ సరాల, ఎంపీడీఓ రతన్ సింగ్, పంచాయతి కార్యదర్శి అర్చన, ఏఈ పిఆర్, ఏపీఓ, ఈసీ, టీఏలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ మండల సమైఖ్య అధ్యక్షురాలుగా యాలటి పావని

### - ఓటింగ్ ద్వారా అధ్యక్ష, కార్యదర్శి ఎన్నిక
### - ఏపీఎం బాలయ్య



పెద్దేముల్ మండల సమైఖ్య నూతన కార్యవర్గం

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):** పెద్దేముల్ మండల మహిళ సమైఖ్య అధ్యక్షురాలుగా మంబాపూర్ గ్రామానికి చెందిన యాలటి పావని ఎన్నికయ్యారు. గురువారం పెద్దేముల్ మండల సమైఖ్య భవనంలో అధ్యక్ష, కార్యదర్శితో పాటు పాలక వర్గం నూతన ఎన్నిక ఓటింగ్ ద్వార కొనసాగింది. కార్యదర్శిగా తలారి స్వరూప (బుద్దారం), కోశాధికారిగ మెల్లగాని మంజుల (తింసాన్ పల్లి) ఎన్నిక మండల అధికారుల సమక్షంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅథితిగా కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా డీపీఎం వీరయ్య, ఏపీఎం బాలయ్య, మాజీ సమైఖ్య అధ్యక్షురాలు అండలమ్మ, కార్యదర్శి అక్షయ, సహాయకార్యదర్శి పద్మమ్మ, కోశాధికారి యశోద, సీసీలు, వీవోఏలు, అకౌంటెడ్, ఆపరేటర్ లు లక్ష్మయ్య, సయ్యద్, అనంతయ్య, సత్యనారాయణ, బాల్రాజ్, మంజుల, స్వప్న, వీరప్ప, నర్సమ్మ, వెంకటేష్తో పాటు 37 గ్రామాల గ్రామ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని – హత్యచేసి ఆపై పోలీసులకు ఫిర్యాదు

- ప్రియుడితో కలసి భర్తను హత్యచేసిన బార్య – మిస్సింగ్ కేసును ఛేదించిన షాద్‌నగర్ పోలీసులు







షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 24): అక్రమ సంబందానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలసి కట్టుకున్న భర్తనే కడతేర్చాలని పన్నాగం పన్నింది. అనుకున్నదే తడవుగా పథకం ప్రకారం భ ర్తను నమ్మించి ప్రియుడితో పాటు భయటకు తీసుకువెల్లి ఇద్దరూ కలసి కిరాతకంగా చంపేశారు. అంతటితో ఆగకుండా ఏమీ తెలియనట్లు తన భర్త కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాది వ్యవహారశైలిలో అనుమానంతో విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను పట్టుకుని కటకటాల్లోనికి పంపారు. గురువారం ఈ కేసుకు సంబందించి షాద్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పట్టణ సిఐ విజయ్ కుమార్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి వివరాలు వెల్లడించారు. ఫరూఖ్‌నగర్ మండలం చిన్న చిల్కమర్రి గ్రామానికి చెందిన ముద్దనోళ్ల అలియాస్ ఎరుకలి యాదయ్య (32)కు గత ఎనమిది సంవత్సరాల క్రితం కొందుర్గు మండలం మహదేవ్‌పూర్ గ్రామానికి చెందిన ముద్దనోళ్ల అలియాస్ ఎరుకలి మౌనిక తో వివాహం జరిగింది. వీరికి ఇరువురి సంతానం. అయితే వివాహం అయిన తరువాత కూలి పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో తాగి కుటుంబ పోషణ కోసం యాదయ్య డబ్బులు ఇచ్చేవాడు కాదు. ఈ కోవలోనే ఎరుకలి మౌనిక మూడు సంవత్సరాలుగా చిన్న చిల్కమర్రి గ్రామానికి సమీపంలోని రాఘవేంద్ర కాటన్‌మిల్‌లో పనికి వెల్లేది. ఆ పత్తి కంపనీకి నిత్యం ఆటోలో కూరగాయలు, వంట సామాగ్రి సరఫరా చేసే ఫరూఖ్‌నగర్ మండలం కందివనం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ ఎరుకలి అషోక్‌తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా అక్రమ సంబందానికి దారి తీసింది. ఇదిలా ఉండగా మౌనిక తన బందువుగా ప్రియుడిని భర్త యాదయ్యకు పరిచయం చేసింది. అప్పుడప్పుడూ యాదయ్య భర్త ఉన్న సమయంలోనే ఇంటికి వచ్చి వెలుతూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో ప్రియుడితో తన భర్త పెట్టే బాధలు మౌనిక చెపుతూ వచ్చేది. దీంతో ఇద్దరూ కలసి యాదయ్యను చంపివేస్తే హాయిగా కలసి జీవించవచ్చని భావించారు. ఇందుకోసం ఎరుకలి అషోక్ రామాంజపూర్ గ్రామంలో తన బాబాయి ఇంటివద్ద దావత్ ఉందని నమ్మించి ఈ ఏడాది ఫిబ్రవరి 18న మౌనికతో పాటు యాదయ్యను తన ఆటోలో తీసుకువెల్లాడు. మార్గమద్యంలో రాత్రి సమయంలో కొత్తూరు మండలం గూడూరు గ్రామం పెద్దగట్టు తండా సమీపంలో రోడ్డు పక్కన ఆటో నిలిపి వేసి నిర్మానుశ్య ప్రదేశంలో మద్యం సేవించారు. ముందుగా ఇద్దరు అనుకున్న ప్రకారం యాదయ్య మద్యం మత్తులో ఉండగా తమ వెంట తెచ్చుకున్న వేట కొడవలితో గొంతు కోసి పక్కనే ఉన్న గుంతలో పడవేశారు. అంతేకాకుండా ఎవరూ గుర్తు పట్టకుండా తమతో తెచుకున్న పెట్రోల్ ను యాదయ్య మృతదేహంపై పోసి నిప్పంటించారు.

పట్టుబడ్డారు ఇలా... భర్తను చంపివేసిన తరువాత అదే రోజు రాత్రి ప్రియుడి ఆటోలో చిన్న చిల్కమర్రి గ్రామానికి చేరుకున్న మౌనిక మరుసటి రోజు ఉదయమే షాద్‌నగర్ పోలీసులకు తన భర్త కూలిపని కోసం భయటకు వెల్లి తిరిగిరాలేదని ఫిర్యాదు చేసింది. మౌనిక ఫిర్యాదు ఆదారంగా మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంబించారు. అయితే ఎరుకలి మౌనిక తన ప్రియుడు అషోక్‌తో కలిసి షాద్‌నగర్ పట్టణంలోని అయ్యప్పకాలనీలో గది అద్దెకు తీసుకుని ఉంటుందన్న సమాచారం తెలుసుకున్న పోలీసులు అనుమానంతో బుదవారం ఇద్దరిని అదుపులోనికి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. ఈ మేరకు నిందితుల నుండి హత్యకోసం వాడిన వేట కొడవలితో పాటు ఆటో , రెండు సెల్‌ఫోన్లను స్వాదీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఏసిపి రంగస్వామి తెలిపారు. కేసు చేదనలో శంషాబాద్ అడీషనల్ డిసిపి కె రామ్‌కుమార్, షాద్‌నగర్ ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి ఆద్వర్యంలో పట్టణ సిఐ విజయ్‌కుమార్, ఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ విజయ్‌బాస్కర్, సిబ్బంది సువర్ణ, నరేందర్, రాజేశ్, కరుణాకర్ లు చాకచక్యంగా వ్యవహరించారని వారికి ఉన్నతాదికారుల ద్వారా తగిన రివార్డులు అందజేస్తామని ఏసిపి తెలిపారు.

# ఉగ్ర దాడులను ప్రోత్సహిస్తున్న వారికి తగిన మూల్యం చెల్లించక తప్పదు

★బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 24): ఉగ్రదాడులను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు తగిన మూల్యం చెల్లించక తప్పదని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు ఎగ్గిడి సత్తయ్య, మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్‌లు హెచ్చరించారు. కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన అమాయక ప్రజలపై మారణహోమంకు వ్యతిరేకంగా గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం దాడిలో ప్రాణాలు కోల్పోయిన యాత్రికులకు ఆత్మకు శాంతి చేకూర్చాలని నివాళ్లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ఉగ్రదాడిలో సుమారు 30 మంది యాత్రికులు మరణించడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. అమాయక యాత్రికులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు తగిన శిక్షతప్పదన్నారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చ జిల్లా నాయకులు కృష్ణకుమార్, రామ్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమిరెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, అంబటి యాదగిరి, కుమార్, ఏకుల మల్లేష్, నవీన్, డిల్లి అనిల్, అంజనేయులు, పాండు,ప్రవీణ్,బాల్‌రాజ్, రాజు, మహేష్, తాళ్ల నరేందర్, చంద్రయ్య చారీ, శ్రీనివాస్, సాయి, నర్సింహ, అం.య్య, శ్రీశైలం, సురేష్, మహేష్, బానుప్రకాష్, మెరుగు మహేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

★మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 24):యువత స్వయం ఉపాధితో ఎదగాలని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సబావత్ కృష్ణ నాయక్‌లు సూచించారు. మండల కేంద్రంలో గాదే యాదగిరి సహస్ర ఆన్‌లైన్, డ్యాక్‌మెంటేషన్ సెంటర్‌ను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ...ఉద్యోగాలకోసం నిరిక్షిస్తూ సమయం వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి పొందె రంగాలపై దృష్టి సారించాలని అన్నారు. ఉపాధి పొందడంతో పాటు నలుగురికి ఉపాధి చూపించిన వారు అవుతారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సరికొండ పాంగు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ అజీజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గాదే కుమార్, వీరమల్ల శ్రీరాములు, యువకులు పాల్గొన్నారు.

# స్టేట్ థర్డ్ టాపర్‌గా నిలిచిన జిల్లెలగూడకు చెందిన జేష్న



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 24):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్లగూడలో నివాసముంటున్న మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పులకరం శివశంకర్ ముదిరాజ్ శ్వేత దంపతుల కుమార్తె జేష్న ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ లో 470 మార్కులు గాను 466 సాధించి రాష్ట్రంలో 3వ స్థానంలో టాపర్ గా నిలిచింది. దీంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు స్నేహితులు శ్రేయోభిలాషులు ఆమెను అభినందించారు. ముందు ముందు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాలని కోరుకున్నారు. పులకరం జేష్న మాట్లాడుతూ... సివిల్ ఇంజనీరు కావాలన్నదే తన తండ్రి లక్ష్యమని తను నెరవేర్చడమే తన జీవిత లక్ష్యం అని తెలిపారు.

# 27న వరంగల్లో సభను జయప్రదం చేయాలి

–రండి కదలి రండి ప్రభంజనంగా బి ఆర్ ఎస్ శ్రేణులు

–భారత రాష్ట్ర సమితి మీర్ పేట్ అధ్యక్షులు అర్కల కామేశ్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 24):ఈనెల 27వ తేదీ వరంగల్ లో నిర్వహించ తలపెట్టిన భారత రాష్ట్ర సమితి పార్టీ రజితోత్సవం వేడుకలలో భాగంగా గురువారం ఉదయం 10 గంటలకు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. భారత రాష్ట్ర సమితి శ్రేణులందరూ భారీ బహిరంగ సభకు వెళ్లేందుకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని కావున కార్యక్రమానికి బి ఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ఉద్యమకారులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఎం ఎం సి బి ఆర్ ఎస్ అర్కల కామేష్ రెడ్డి కోరారు.

# బీజేఎంసీలో ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్‌లో పాల్గొన్న కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 24): ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని 9 వ డివిజన్ కిస్మత్‌పూర్‌లో వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెరిఫికేషన్‌లో ప్రజలతో మాట్లాడారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు జాబితాల వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఎం.యాదయ్య, బిల్ కలెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# లాల్ పహాడ్ చౌరస్తాలో కాశ్మీర్ పాల్గంలో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్:25): మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామానికి చెందిన అజంపటెల్ ఆధ్వర్యంలో గురువారం నాడు రాత్రి లాల్ పహాడ్ లో కొవోతుల ర్యాలీ నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. అజం పటేల్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో నీ పహల్గామ లో జరిగిన ఉగ్రవాద దాడుల ను ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు దేశ ప్రజల ధైర్యాన్ని తక్కువ చేయలేవని ఆయన తెలిపారు. భారతదేశ ప్రజలు సహనం పాటిస్తుంది అని, విర్రవిగితే మీకు తగినగుణపాఠం చెప్పక తప్పదు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు అంజయ్య. మంగలి శివ, వడ్ల బాను, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదవాలి

★మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్

★ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనభర్చిన విద్యార్థినికి అభినందనలు



కందుకూరు,మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 24): తాము అనుకున్న లక్ష్యం వైపు పయనిస్తూ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ సూచించారు. ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనభర్చి ఎంపీసీ గ్రూప్‌లో 954/ 1000 మార్కులు సాధించి మోడల్ కళాశాల టాపర్‌గా నిలిచిన మండలంలోని బాచుపల్లి గ్రామానికి చెందిన పోలా తేజస్వినిని గురువారం మాజీ సర్పంచ్ శాలువాతో సన్మానించి, 10 వేల రూపాయల నగదు ప్రోత్సాహకం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించడంలో తేజస్విని నిదర్శనమన్నారు. ఇక్కడితో ఆగకుండా భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షలు రాసి మంచి ఉద్యోగం సాధించాలని, తల్లితండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు కొంతం అంజిరెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉద్యమకారుడు కొంతం లింగారెడ్డి, కప్పాటి అంజిరెడ్డి, నగేష్ గౌడ్, అధ్యాపకుడు హరీష్ గౌడ్, తేజస్వీ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన బీజేపీ నేతలు




**షామీర్పేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):** అలియాబాద్ గ్రామంలో ఉమ్మడి షామీర్పేట్ మండల బీజేవైఎం అధ్యక్షులు శరత్ కుమార్ , నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో నిరాయుధ యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడి ని తీవ్రంగా ఖండిస్తూ గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మాజీ అధ్యక్షులు విక్రం రెడ్డి , జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం దుర్మార్గమైన చర్యని పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను అంతం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ ఈ కార్యక్రమంలో శామీర్పేట్ మండల అధ్యక్షులు కొరివి కృష్ణ ,తుంకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం నరసింహా రెడ్డి , షామీర్పేట్ మండల మాజీ అధ్యక్షులు కైరా యాదగిరి, జిల్లా బీజేవైఎం కార్యదర్శి సాయి గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మల్యాల మహేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అల్లం శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు చారి, ఓబీసీ మోర్చా మండల మాజీ అధ్యక్షులు కొంగ బాలకృష్ణ, బూత్ అధ్యక్షులు చిటికుల సత్యం, సంతోష్ ,శ్రీకాంత్, రెడ్డి, నాయకులు మధుసుదన్ రెడ్డి, సొప్పరి వెంకటేష్, జంగారెడ్డి, తుంకుంట నరేందర్ రెడ్డి, సామల నరసింహా, సూర్యం, కుంచె నరసింహా, మల్యాల సత్యనారాయణ, గుండ స్వామి ప్రవీణ్ వెంకటేష్ శ్యామ్ కుమార్ చందు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దుర్మార్గన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం..

## కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



**యాలాల మేజర్ న్యూస్:(ఏప్రిల్ 24)** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను కేవీపీస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) వికారాబాద్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని పహాల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్లిన 27 మంది పర్యాటకులను విచక్షణరహితంగా దాడి చేసి తుపాకులతో కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారత దేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని అన్నారు. పరస్పర సహకారం సహనంతో ప్రపంచ అభివృద్ధి జరుగుతుందే తప్ప ప్రజల ఆచారాల సాంప్రదాయాలు ఆహార అలవాట్లపై ద్వేషం పెంచుకోవడం వల్ల ఒనగూరేది ఏమీ లేదని అన్నారు, పర్యాటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజానీకం నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు దేశంలో ఆర్మీలో రెండు లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి దేశ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పి కొట్టాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

## మహిళా సమాఖ్య మండల నూతన కార్యవర్గం ఎన్నిక



మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)** మహిళ సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ... గత ప్రభుత్వాల కంటే భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. మహిళల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తుందని అన్నారు. అనంతరం నూతన మండల కార్యవర్గాన్ని సన్మానించారు. మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలుగా కావలి సంతోష, కార్యదర్శిగా సుధా, కోశాధికారిగా పిరంపల్లి గ్రామానికి చెందిన శ్రీలతను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, శ్రీనివాస్ మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 23)**



అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను బిజెపి మండల అధ్యక్షుడు గుడిల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా దిశ కమిటీ అడ్వైజర్ మెంబర్ డాక్టర్ జానకిరామ్ చౌహాన్, జిల్లా మహిళా మోర్చా సౌమ్య రెడ్డి అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పాలు, కోడిగుడ్లు, బాలామృతం, భోజనాన్ని, హాజరు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో పిల్లలకు, గర్భిణీ లకు, బాలింతలకు, అందించే పోషక ఆహార పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రలింగం, కొండ ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్ అంగన్ వాడి టీచర్లు పద్మమ్మ, అనసూజ తదితరులు ఉన్నారు.

# జేఎన్ టీయుహెచ్ వైస్ చాన్స్ లర్ ను మర్యాద పూర్వకంగా కలసిన కేపిఆర్ఐటి వైస్ చైర్మన్ కొమ్మురి ప్రశాంత్ రెడ్డి



కిషన్ కుమార్ రెడ్డి పూలబొకే అందిస్తున్న ప్రశాంత్ రెడ్డి, సుధీర్ ప్రేమ్ కుమార్

**ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( ఏప్రిల్ 24) :** కేపిఆర్ఐటీలో విద్యా సాంకేతిక సాంస్కృతిక రంగాలలో విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే రెండు రోజుల ఆరోహణ కార్యక్రమానికి జేఎన్ టీయుహెచ్ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ తాడికొండ కిషన్ కుమార్ రెడ్డిను గురువారం కెపిఆర్ఐటి వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్, డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ మేరకు విద్యార్థుల నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు, విద్యార్థుల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించించినట్లు ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# ఉగ్రదాడిని నిరసిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ....

## ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

**వికారాబాద్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 24):**



కశ్మీర్‌లోని పహల్గాంలో దాడిని నిరసిస్తూ వికారాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ న్యాయ వాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వికారాబాద్ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు నాలి బసవరాజ్ మాట్లాడుతూ.. పహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనకు కారకులైన వారిని ఎవరిని వదిలి పెట్టొద్దని కేంద్రానికి లేఖ రాశారు. ఆ లేఖను వికారాబాద్ ఆర్డీవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో.. బార్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి పోలీస్ వెంకట్ రెడ్డి , ఉపాధ్యక్షుడు శంకరయ్య , కోశాధికారి మోహన్ రాథోడ్, లైబ్రేరియన్ సాయి కుమార్ తో పాటు న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉగ్ర వాదుల దాడి అమానుషం...

## మైనార్టీ నాయకుడు ఎస్.ఎం.గౌసన్

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):**



జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాంలో అమాయకులపై ఉగ్రవాదుల దాడి అమానుషమని మైనార్టీ నాయకులు ఎస్.ఎం.గౌసన్ అన్నారు. ఉగ్రవాదుల దాడి ఘటనలో అన్ని కోణాల్లో పరిశీలన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనలో సయ్యద్ ఆదిల్ హుస్సేన్ ఉగ్రవాదులతో పోరాడి భారత పర్యాటకులను రక్షించే ప్రయత్నంలో బలైపోయాడన్నారు. మానవతం మరిచి ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. మతాల మధ్య రాజకీయాలు చేయకుండా వాస్తవాలను పరిశీలించి ఉగ్రవాదులను అంతమొందించాలని కోరారు.

# చూసొద్దాం పదండి

## శ్రీ చీర్యాల్ ఆలయ బ్రహ్మోత్సవాలు



గర్భగుడిలోని స్వామివారు.

- ⇨ఆహ్లాదకరమైన వాతావరణంలో కొలువుదీరిన శ్రీలక్ష్మీనృసింహుడు
- ⇨వైభవంగా ప్రారంభమైన ఆలయ సప్తమదశ బ్రహ్మోత్సవాలు
- ⇨ భక్తుల కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు, 108 వాహనాలు, పలు సేవా కేంద్రాల ఏర్పాట్లు
- ⇨భక్తుల రద్దీకి అనుగుణంగా పూర్తి ఏర్పాట్లు చేసిన ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ



ఆలయ ప్రధాన గోపురం

**కీసర,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24 ):**
ప్రకృతి రమణీయమైన ఆహ్లాదకరమైన వాతావరణం, చుట్టు పచ్చటి పోలాలు వాటికి హారం తోడిగినట్టుగా నీటితో నిండిన చెరువు ఆ చెరువు చివరన వెలిసిన భక్తుల కొంగుబంగారంగా పేరొందిన శ్రీసంకల్పసిద్ధి స్వామిగా వెలుగొందుతున్న చీర్యాల శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం... చీర్యాల్ ప్రధాన చౌరస్తా నుండి కమాన్ నుండి కిలోమీటర్ దూరం లో ఉన్న ఈ ఆలయంకు చేరుకునే క్రమంలో ఆ చెరువు కట్టపై వేళ్లే క్రమంలో చూసేందుకు రెండు కన్నులు చలవనే చెప్పుకోవాలి. ఇంత చక్కటి వాతావరణం లో



వెలిసిన శ్రీ శాంత స్వరూపుడు లక్ష్మీనృసింహ్మాస్వామివారి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రతియేడు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి లు అంగరంగవైభవంగ నిర్వహిస్తుంటారు.

**బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమాలు వివరాలు....**

మహానగరానికి అత్యంత చేరువలో ఉన్న ఈ ఆలయంలో నేడు అంగరంగ వైభవంగా ప్రారంభమైన్నాయి. ఈనెల



27వ తేది వరకు 17వ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరగనున్నాయి. దేవస్థానం ఆధ్వర్యంలో విస్తృత మైన ఏర్పాట్లు చేశారు. యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనృసింహ గాయత్రి వేద విద్యా పరిషత్ ఆచార్యత్వం లో మహా వైభవంగా వైదిక కార్యక్రమాలు మొదలైన్నాయి. మొదటి రోజు గురువారం సాయంత్రం 5 గంటలకు ఆలయ ఫౌండర్ - చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ నివాసం చీర్యాల గ్రామంలో ఊరేగింపుగా డప్పు వాయిద్యాలు,



బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన చీర్యాల్ శ్రీ లక్ష్మీనృసింహ్మ ఆలయం

సాంస్కృతిక కళాకారుల నృత్యాలు తిరిగి స్వామి దేవాలయానికి తీసుకువేళ్లగా గ్రామంలో ఓ పండుగ వాతావరణం నెలకొంది.

**రేపటి పూజా కార్యక్రమాల వివరాలు..**

25వ తేది శుక్రవారం రోజున స్వామివారికి పంచామృత నవ కళాశాభిషేకం,విశ్వక్సేన పూజ, పుణ్యావచనం, రక్షాబంధనం , అఖండ జ్యోతి స్థాపన, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, సుదర్శన నరసింహయోగం వివిధ పూజా కార్యక్రమాలు ప్రారం భమవుతాయి. 26వ తేది శనివారం రోజున ఉదయం 10 గంటలకు శ్రీ యాదాద్రి ప్రధానార్చకులు నల్లం దిగులు నృసింహ చార్యులు ఆధ్వర్యంలో ఆలయ ఫౌండర్ - చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గారి చేతుల మీదుగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారి తిరు కళ్యాణ మహొత్సవంవేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ఘనంగా జరగనుంది. 27వ తేది ఆదివారం రోజున మహా పూర్ణాహుతి, శతఘటాభిషేకం, అలంకరణ, పంచహారతులు చక్రస్నానం తో ఈ యొక్క బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో మూడు రోజులు శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లోనిత్య అన్నదాన కార్యక్రమం జరుగుతుంది.

### భక్తుల రద్దీకి అనుగుణంగా పూర్తి ఏర్పాట్లు

**ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ...**



ఆలయ బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నిఏర్పాట్లు పూర్తిచేశాం. గతేడాది కంటే ఈయేడు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎండలను దృష్టిలో పెట్టుకొని భక్తుల కోసం ప్రత్యేకంగా మంచినీటి సౌకర్య చలువ పందిర్లు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నాం. దానితో పాటు భక్తుల కోసం ఆర్టీసీ వారు ప్రత్యేకంగా బస్సులను నడుపుతున్నారు. 108వాహనాలను సైతం ఏర్పాటు చేస్తున్నాం. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ - చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ తెలిపారు.

## ఘట్‌కేసర్ లో పట్టణ నర్సరీ భూమిని పరిశీలించిన హైడ్రా అధికారులు

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 24):**
ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కేంద్రంలోని పట్టణ నర్సరీ స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జాకు పాల్పడుతున్నాడనే ఫిర్యాదు తో హైడ్రా అధికారులు ఆ స్థలాన్ని గురువారం పరిశీలించారు. ఘట్‌కేసర్ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 127/ బి ప్రభుత్వ సీలింగ్ భూమి లో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణ నర్సరీని ఏర్పాటు చేశారు. కాగా ఘట్‌కేసర్ కు చెందిన కందకట్ల మాధవరెడ్డి గత కొంతకాలంగా నర్సరీ స్థలం తనదేనని నర్సరీ బోర్డును చెరిపివేసి తన పేరు రాయించడం, గేటుకు తాళం వేస్తూ కబ్జాకు యత్నిస్తున్నాడని ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్, మాజీ వార్డు సభ్యుడు బర్ల దేవేందర్ ముదిరాజ్ ఇటీవల హైడ్రా అధికారులను కలిసి ఫిర్యాదు చేయగా హైడ్రా ఇన్స్పెక్టర్ సైదులు, ఎమ్మార్వో హేమ మాలిని, ఆర్ఐ సాయిరాం నర్సరీ స్థలాన్ని సందర్శించి పత్రాలను పరిశీలించారు. మరోసారి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.



## జిల్లాలో అధిక నిధులు మంజూరు చేసి

# రహదారుల పనులు చేపడుదాం....

### ◆శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):**
జిల్లాలో అధిక నిధులు మంజూరు చేసి రహదారుల పనులను చేపడుద్దామని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ మండలం మదన్ పల్లి దగ్గర 4.45 కోట్ల కొత్త గడి నుండి బంటు వారం వరకు చేపట్టే పునర్నిర్మాణ పనులకు స్పీకర్ శంకుస్థాపన చేశారు. తదనంతరం కోటి 81 లక్షల వ్యయంతో అనంతగిరి గుట్ట నంది విగ్రహం వరకు నిర్మించిన సీసీ రోడ్డును స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెరుగైన రవాణా సౌకర్య వసతులు కల్పించేందుకు ఎన్ని నిధులైన వెచ్చిస్తామన్నారు. రవాణా ముఖ్యమైన రవాణా రహదారులతో పాటు తోపాటు గ్రామాల్లో సీసీ రోడ్ల ఏర్పాట్లకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అటవీ శాఖ అతిథి గృహ ఆవరణలో మూడు కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్న 4 కాటేజ్ లను స్పీకర్ పరిశీలించారు. ఇందులో భాగంగా అనంతగిరిగుట్ట రహదారిలో స్పీకర్ చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీసీఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో వినయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా
# బీఆర్ఎస్ రజతోత్సవ సభ....

## బీసీ కమీషన్ మాజీ సభ్యులు ఎన్. శుభప్రద్ పటేల్
## బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలని శుభప్రద్ పటేల్ పిలుపు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):** వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరగబోయే బీఆర్ఎస్ సభ చరిత్రలో నిలిచిపోతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ తెలిపారు. తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు యావత్ రాష్ట్రం ఏకమవుతుందన్నారు. అన్ని దారులు ఎల్కతుర్తి వైపు అడుగేస్తున్నయన్నారు. బండెనక బండి కట్టినట్టు అంతా సభా ప్రాంగణం వైపు కదం తొక్కుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ 25 వసంతాల పండగలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏ ప్రకటన చేస్తారనే ఆసక్తి సర్వత్రా నెలకొందని తెలిపారు. మార్పు పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఏమార్చి 16 నెలలు అవుతుందని,ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఆశ చూపి నయవంచనకు గురిచేసిందన్నారు. ఇచ్చిన గ్యారంటీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదని, మహాలక్ష్మీ పథకం కింద రూ.500 గ్యాస్ సబ్సిడీ వేస్తామని మోసం చేసిందన్నారు. కేవలం రెండు, మూడు నెలలు మాత్రమే సబ్సిడీ వేసిందనీ,ఆ తర్వాత రూ.50 మాత్రమే సబ్సిడీ వేస్తుంది అని అన్నారు.ఇదే విషయంపై ఇటీవల రేవంత్ సర్కార్ ప్రజాగ్రహానికి గురైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ దమననీతిని ప్రజలు ఎండగట్టారు అని పేర్కొన్నారు. రహదారిపైకి వచ్చి మరి తమ ఆగ్రహాన్ని వెల్లగక్కారని ఆయన చెప్పారు. రైతు భరోసా ఇవ్వలేదు, రేపు, మాపు అని కాలం గడుపుతుందన్నారు. రైతు భరోసా వేయలేదని మంత్రులే అంగీకరిస్తున్నారనీ, రైతు భరోసా సంక్రాంతికి వేస్తామని చెప్పి వాయిదాల పర్వం కొనసాగిస్తున్నదని అన్నారు. తర్వాత జనవరి 26 అని ప్రకటించింది, అటు నుంచి మార్చి 31వ తేదీ డెడ్ లైన్ విధించింది, అలా రోజుకో మాట, పూటకో అబద్ధ చెప్పి కాలం వెల్లదిస్తుందని ఆరోపించారు. రుణమాఫీపై రేవంత్ సర్కార్ కొర్రీలు పెట్టింది. తొలుత లక్ష వరకు మాఫీ చేస్తామని ఉదరగొట్టింది. ఆ లక్ష రుణమాపీలో లెక్కలేని ఆంక్షలు విధించింది. కొందరినీ ఎంపిక చేసి మరి రుణమఫీ చేసింది. 2 లక్షల వరకు రుణమాఫీ అని ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించింది. 2 లక్షల పైన ఉన్న రుణం ఉన్నవారు అప్పో సప్పో చేసి రుణం కట్టారు. అలాంటి వారికి రుణమాఫీ చేయలేదు. రుణమాఫీ కానీ వారి గ్రామ గ్రామాల్లో ఉన్నారు. రేవంత్ సర్కార్ తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. ఆరుగాలం పండించిన పంటను కూడా రేవంత్ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదు. కల్లాల నుంచి తీసుకొచ్చిన పంట మార్కెట్ కమిటీల్లో మగ్గుతున్నది. ఇటీవల కురిసిన అకాల వర్షంతో వరి, మిరప పంట తడిసింది. పంట తడిసి ముద్దవడంతో అన్నదాతలు అరణ్యరోదనకు గురవుతున్నారు. ఎన్నికల ముందు ఏ హామీలిచ్చారు..? ఇప్పుడేం చేస్తున్నారు అని రేవంత్ సర్కార్ ను నిలదీస్తున్నారు. రేవంత్ సర్కార్ దమననీతిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ వేదిక నుంచి ఎండగట్టనున్నారు. కేసీఆర్ సభకు 10 లక్షల పైచిలుకు జనం తరలి రానున్నారు. ఎల్కతుర్తి సభ నుంచి కేసీఆర్ సమర శంఖం పూరించే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల కాలంలో చేసిన దారుణాలను కళ్లకు కట్టినట్టు వివరిస్తారు.బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వికారాబాద్ జిల్లా నుంచి భారీగా జనం తరలి రావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శుభప్రద్ పటేల్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడకను కదం తొక్కాలని ప్రజలను కోరారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## రూ.2 లక్షల నుండి రూ.20 లక్షల వరకు డ్వాక్రా రుణాలు
## కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం
## కోటపల్లి మార్కెట్ ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న కోటపల్లి ఏఎంసి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24 ):** మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల సమైఖ్య సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅథితిగా హాజరై మాట్లాడుతూ ప్రతి మహిళ కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ధ్యేయమన్నారు. అందుకు ప్రభుత్వం మహిళా అభివృద్ధి కోసం కోట్ల రుపాయల నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ . ప్రభుత్వం మనోహర్ రెడ్డి చొరువతో డ్వాక్రా మహిళలకు ఎక్కడ లేని విధంగా పెద్దేముల్ మండలంలో రైస్ మిల్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశంను కల్పిస్తుందని తెలియచేశారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో మహిళలకు ఉచిత సన్న బియ్యంతో పాటు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. డ్వాక్రా మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.2 లక్షల నుండి రూ.20లక్షల వరకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు కూడ మహిళల పేరుతో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. చిన్న చిన్న వ్యాపారం కోసం రుణాలు కల్పిస్తామని, ప్రతి మహిళ ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. నాలుగు ఏళ్ల కాంగ్రెస్ పాలనలో నాలుగు కోట్ల మహిళలను కోటీశ్వరులు చేయడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అంతేగాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి డ్వాక్రా సంఘాల సభ్యులు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో అట్టి సంఘాలకు వడ్డీలేని రుణంతో కొత్త బస్సులను కూడ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీపీఎం విరయ్య, ఏపీఎం బాలయ్య, మాజీ సమైఖ్య అధ్యక్షురాలు అండలమ్మ, కార్యదర్శి అక్షయ, సహయకార్యదర్శి పద్మమ్మ, కోశాధికారి యశోద, సీసీలు, %×% వీవోఏలు, అకౌంటెడ్, ఆఫరేటర్లు లక్మయ్య, సయ్యద్, అనంతయ్య, సత్యనారాయణ, బాల్రాజ్, మంజుల, స్వప్న, వీరప్ప, నర్సమ్మ, వెంకటేష్తో పాటు 37 గ్రామాల గ్రామ సంఘం 'అధ్యక్ష, కార్యదర్శులు పాల్గోన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు

# ఉపాధి హామీ కూలీలకు రోజు రూ.600 కు పెంచాలి ....

## వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):** గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తిమ్మాయిపల్లి గ్రామంలోని ఉపాధి పని కూలీల ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం బృందం సందర్శించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు హెచ్. సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి పి. రఘురాం మాట్లాడుతూ.... తిమ్మాయిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు గత ఆరు వారాలుగా పనిచేస్తున్న నేటికీ ఒక రూపాయి డబ్బులు వారి అకౌంట్లో పడకపోవడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా ఆరు వారాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో నీడ, త్రాగేందుకు నీరు, మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొలతల పేరుతో ప్రభుత్వం నిర్ణయించిన వేతనం కోత విధించడం సరైంది కాదన్నారు. రోజు కూలీ 307 రూపాయలు ఉంటే కూలీలకు మాత్రం రోజు 100 లేదా 150 రూపాయలు కూలీలకు చెల్లించడం దుర్మార్గమన్నారు. ఈ డబ్బులు వారి యొక్క కుటుంబ పోషణకు ఏమాత్రం సరిపోవని అన్నారు. ఒకవైపు నిత్యవసర ధరలు విపరీతంగా తొలగిపోతున్నయి. మరోవైపు సరైన వేతనాలు రాక, ఆ వేతనాలు సకాలంలో ఇవ్వక ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పెరిగిన ధరలకు కనుగుణంగా ఉపాధి హామీ రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని 200 పని దినాలు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పని దినాలు తగ్గించడానికి తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఉపాధి కూలీలకు గడ్డపారలు,గంపలు వంటి పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సీఎహ్. సత్యయ్య,శ్రీనివాస్, శేఖర్ కూలీలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి....

**దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):**



దోమ మండలపరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం స్థానిక నాయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే ,డీసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొకటి అమలు చేస్తుందని, ఉన్నత వర్గాల వారు తిన్నట్లె పేదలకు కూడా సన్నబియ్యం ఇవ్వలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు.అలాగే సన్నరకం వరి పండించిన రైతులకు 500/- బొనస్ ఇస్తున్నామని రైతులు దళారులకు వడ్లు అమ్మి మోసపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో దోమ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,ఎంపీడీవో పి.గ్యామా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సి సిలక్ష్మారెడ్డి,రాములుగౌడ్,బంగ్లాయాదయ్య గౌడ్, శేఖర్, దోమ మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని ఖండించిన సిపిఐ...

▸▸ 145 కోట్ల మంది భారతీయులు తలుచుకుంటే పాకిస్తాన్ నామరూపం లేకుండా పోతుంది ▸▸ గత మూడు సంవత్సరాలుగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ లేదు ▸▸ మోడీ పాలనలో దేశంలో నిరుద్యోగం పెరిగింది ▸▸ దేశాన్ని దోచుకొని దాచుకోమని బడా బాబులకు మోడీ ప్రభుత్వం చెబుతోంది ▸▸ మోడీ పాలలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయి ▸▸ బిజెపి పాలనలో మైనారిటీలపై దళితులపై దాడులు ఎక్కువయ్యాయి ▸▸ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుచేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి కే రామస్వామి





మొయినాబాద్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 24 ) దేశ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని కొట్టి వచ్చినట్టు కళ్ళకు కట్టినట్టు జరుగుతున్న సంఘటనలో కనిపిస్తున్నాయని దేశ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ రామస్వామి అన్నారు గురువారం మండల పరిధిలోని తోల్కట్ట గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ మహాసభ గ్రామ కార్యదర్శి ఎం వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశ్మీర్లో టూరిస్టులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ త్రీవంగా ఖండిస్తుందనీ 27 మంది అమాయక ప్రజలు ఉగ్రదానికి బలి అయ్యారు అని ఆవేదన వ్యక్తం చేశారు భారతదేశంలో గత మూడు సంవత్సరాల నుండి ఆర్మీ రిక్రూట్మెంట్ లేదని రిటై డర్ ఆర్మీ చెప్పడం పాలకపక్షాలు సిగ్గుతో తల దించుకోవాలని తెలిపారు భారతదేశంలో 145 కోట్ల మంది ఒక సారీ తలుచుకుంటే ఉగ్రవాదులను ప్రోతాయిస్తూ భారతదేశం పైకి ఉసుగల్పుతున్న పాకిస్తాన్ అనే దేశం ఎక్కడ ఉంటుందో ఒక్కసారి ఊహించుకోవాలని హెచ్చరించారు దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత మైనారిటీలపై దళితులపై దాడులు జరుగుతున్నాయని నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే భారతదేశంలో మాత్రం దానికి భిన్నంగా గ్యాసు పెట్రోల్ డీజిల్. రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రజల. యొక్క కొనుగోలు శక్తి రోజుకు తగ్గుతుందని పేర్కొన్నారు దేశంలో నిరుద్యోగం పెరుగుతుందని ఆర్థిక దోపిడి. జరుగుతుందని బడా పారిశ్రామికవేత్తలకు బడా బాబులకు పాలక పక్షాలు వాతస్తు పలుకుతున్నాయని. తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ను వెంటనే అమలు చేయాలని లేదంటే ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో %చీఖీ×ఔ% జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల మొయినాబాద్ మండల్ సిపిఐ కార్యదర్శి. కే శ్రీనివాస్ పాల్గొన్నారు. తోల్కట్ట గ్రామంలో గ్రామ శాఖ మహాసభలో నూతనంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కార్యదర్శిగా. ఎం వెంకటయ్య. బి మల్లేష్ సహాయ కార్యదర్శిగా. హెచ్ పాండు కోశాధికారిగా. ఎండి జలీల్ అధ్యక్షుడిగా. జె రాజు మీడియా కమిటీ. బోడ వెంకటయ్య బుజ్జయ్య కే శంకర్ కే గోపాల్ కె రాములు తదితరులు పాల్గొన్నారు

# దేశ భద్రతకు భంగం...

▸▸ అఘాయిత్యాల పై కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలి

▸▸ పహల్గామ్ దాడిని ఖండిస్తూ.. ▸▸ నిరసన తెలిపిన బిఆర్ఎస్ నేతలు




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 24): మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాశ్మీర్లోనీ పహల్గామ్ లో జరిగిన అమానుష ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ భారత రాష్ట్ర సమితి నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ దాడిలో 26 మంది అమాయకులు ఉగ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన ఘటన ప్రజాస్వామ్యానికి మచ్చలా తయారు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమరులైన వారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి నాయకులు మాట్లాడుతూ...దేశ భద్రతకు భంగం కలిగించే ఇటువంటి అగాయిత్యాలపై కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి దోషులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. భూపాల్ రెడ్డి, దిప్లా చౌహన్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, రజాక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాలరాజు, యాదిరెడ్డి, సిద్దాల బీరప్ప, మదారి రమేష్, యాదగిరి చారి, మోహన్ నాయక్, అర్జున్, జంగయ్య, సుదర్శన్, సుర్విలత, శేఖర్ గౌడ్, సింగం రాజు, సాలయ్య, సాయి, హాతిరామ్, పవన్ జగన్ రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్24): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిఐటియు బాలాపూర్ మండల కమిటీ అధ్యక్షులు దాసరి బాబు ఆధ్వర్యంలో కార్మికుల హక్కులకు నాంది పలికిన మే డేను జయప్రదం చేయాలని గురువారం వాల్ పోస్టర్ ను మీర్ పేట్ కార్యాలయం ముందు ఆవిష్కరించారు. సందర్భంగా కామ్రేడ్స్ మాట్లాడుతూ... 8 గంటల పని అమలు కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుందాం అన్నారు. కార్మికులకు నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై పోరాడి, కార్మికులకు కనీసం వేతనం 26,000 ఇతర సదుపాయాల కొరకు ఉద్యితమన్నారు. వారానికి ఐదు రోజులు పని దినముల కోసం ఐక్యమవుదాం, ఈసీఐ పీఎఫ్ అమలు చేయాలని కోరుదామన్నారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు యాదగిరి చారి, ధనుజయ్, మీర్ పేట్ కార్మికులు, సూపర్వైజర్లు బాలకృష్ణ, రాజు, రాజిరెడ్డి, నరసింహ, సిహెచ్ యాదయ్య, నాగరాజు, ప్రభాకర్, నరసింహ,బి. రవి, సత్తయ్య, శ్రీధర్, బి. నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# పెల్లుబికిన ప్రజాగ్రహం

▸▸ పాకిస్థాన్‌కు సరైన బుద్ధి చెప్పాలి

▸▸ హిందూ ఐక్య వేదిక హెచ్చరిక

▸▸ ఉగ్రదాడికి వ్యతిరేఖంగా షాద్‌నగర్‌లో నిరసన



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 24): ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ కు భారత ప్రభుత్వం సరైన గుణపాఠం చెప్పాలని షాద్‌నగర్ హిందూ ఐక్యవేదిక నాయకులు అన్నారు. ఫెహల్గామ్ ఘటనపై స్థానిక హిందై ఐక్య వేదిక ఆద్వర్యంలో గురువారం పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయం నుండి ముఖ్య కూడలి మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ముఖ్య కూడలిలో పాకిస్తాన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఉగ్రవాదానికి, పాకిస్తాన్ కు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హిందూ ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ బారతదేశం తలుచుకుంటే పది నిమషాల్లో పాకిస్థాన్ పని ముగిస్తుందన్నారు. ఈ సారి పాకిస్థాన్‌కు తగిలే దెబ్బ ఎలా ఉండాలంటే మరో దశాబ్దం వరకు భారత్ గురించి ఆలోచించాలంటేనే వణుకు పుట్టేలా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలుస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్య వేదిక నాయకులు చెట్ల వెంకటేశ్, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మఠం రాజయ్య, నాగిళ్ళ ప్రభాకర్, గూడెం రమేశ్, గుడాల రమేశ్, వంశి, మహేశ్, బీసి సేన నాయకురాలు జయ శ్రీకాంత్, డాక్టర్స్ యూనియన్ నాయకులు చందులాల్, కిరణ్‌కుమార్, బీజేపి నాయకులు అందెబాబయ్య, పాలమూరి విష్ణువర్ధన్ రెడ్డి, హరిబూషన్, కాసోజి శివ, వంశి, మల్చలం మురళి, పసుపుల ప్రశాంత్, శ్రీనివాస్ చారి, బీఆర్ఎస్ నాయకులు కొందూటి నరేందర్, బచ్చలి నర్సింహ్మా, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, షాద్‌నగర్ న్యాయవాద బార్ కౌన్సిల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, న్యాయవాదులు ప్రభాకర్ గౌడ్, మంగు మోహన్ రావ్, మనోహర్ రెడ్డి, మణికంఠ, మాదవ రెడ్డి, సేవిక సమితి నాయకురాలు బాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, వరలక్ష్మి, రాజు, క్యామ మహేశ్, అజయ్, ఆర్కె, విజయ్, మార్వాడి మంచ్ నాయకులు జగదీశ్, కృష్ణ, గజేందర్, రాజు,ప్రమోద్, కసిల్, ఓంప్రకాశ్, భరత్, శుభం,పవన్, మహేందర్ వ్యాపారులు నాగిళ్ల భవాని శంకర్, పెద్ది రామ్మోహన్, నాగిళ్ల కిషోర్, దండువాసు, మధుసుదన్ చారి తదితరులు పాల్గొన్నారు.



## కాశ్మీర్ టూరిస్టులపై ఉగ్రదాడి హేయమైన చర్య

-బిజెపి మండల అధ్యక్షులు పెద్దయ్య యాదవ్



మాడ్గుల, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 24): అమాయక టూరిస్టులపై ఉగ్రవాదుల పాశవిక దాడిని ప్రతిఒక్కరు ఖండించాలని భారతీయ జనతాపార్టీ మాడ్గుల మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్య యాదవ్ అన్నారు. భారత్ లో విద్రోహ చర్యలకు పాల్పడే ముష్కర మూకలను ప్రభుత్వం తక్షణమే ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన టూరిస్టుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ బిజెపి ఆధ్వర్యంలో గురువారం మాడ్గుల మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలిలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామపంచాయతి కార్యాలయం వరకు టెర్రరిజం డౌన్ డౌన్ , భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు గౌని మల్లేష్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు కడారి జంగయ్య యాదవ్, మాదాసు వెంకటయ్య గౌడ్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు పాలకూర్ల రఘుపతిగౌడ్, జమలాపురం రాంకిషన్, దామర్ల అశోక్, ఇరివెంటి భూపేష్ చారి, బెల్లంకొండ కృష్ణ, భాస్కర్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం - రైతులకు చుట్టం

## ధరణి లోపాలను తొలగించిన ప్రభుత్వం
## భూధార్‌తో భవిష్యత్తు భూ సమస్యలకు చెక్
## సమస్యలు ఉన్న ప్రతి రైతు అప్పీలు చేసుకునే అవకాశం
## కలెక్టర్ గౌతం పోట్రూ



**కీసర,మేజర్ న్యూస్(ఏప్రిల్, 24):**
"భూభారతి చట్టం రైతులకు చుట్టంలాంటి రక్షణ ఇవ్వనున్నది" అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ పేర్కొన్నారు. జిల్లాలోని కీసర మండలంలోని చీర్యాల గ్రామంలో జయ మోహన్ ఫంక్షన్ హాలులో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథి గా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి లతో కలిసి మండల తహశీల్దార్ అశోక్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో వచ్చిన లోపాలను పరిశీలించి, రైతులకు న్యాయం చేయాలనే దృక్కోణంతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వివరించారు. అంతకుముందు రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునేందుకు రైతులు అడిగిన సందేహాలకు సావధానంగా సమాధానం ఇస్తూ, ప్రతి రైతుకు భూ హక్కులకు సంబంధించి అప్పీలు చేసుకునే అవకాశం ఉన్నదని,రైతులు అడిగిన అంశాలని తహశీల్దార్ నోట్ చేసుకున్నారని,ప్రతి సమస్య అధికారులు పరిష్కారం చూపుతారని పేర్కొన్నారు. అందులో కుంటలు ఇర్రిగేషన్ అధికారులు చూస్తారని అట్టి విషయాన్ని కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామని బాధిత రైతులకు హామీ ఇచ్చారు అలాగే మండలంలోని బర్సిగుడా గ్రామ రెవెన్యూ సమస్య మా దృష్టి లో ఉందని,అలాగే అనవసరంగా చేర్చబడిన నిషేధిత జాబితా లో చేర్చబడిన భూముల ఖాతాలు కూడా పరిశీలించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ ప్రయివేటు భూముల మధ్య ఉన్న సరిహద్దుల విషయంలో కూడా వచ్చే నెలలో భూ సదస్సులో వినతులు రైతుల నుంచి నేరుగా స్వీకరించి ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని ఏ రైతుకుడా అధైర్య పడద్దని సదస్సులో పేర్కొన్నారు.

భూధార్ ద్వారా శాటిలైట్ ఆధారిత మ్యాపింగ్

భవిష్యత్తులో భూ ఆక్రమణ సమస్యలు రాకుండా భూధార్ పేరిట శాటిలైట్ ఆధారిత భూసర్వే, మ్యాపింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనివల్ల భూముల సరైన సరిహద్దులు, కొలతలు నమోదు అవుతాయని, తద్వారా భవిష్యత్తు తరాలకు స్పష్టత కలుగుతుందని పేర్కొన్నారు.

వీఆర్ఓ వ్యవస్థ పునరుద్ధరణ %-% ప్రజల చెంతకు రెవెన్యూ అధికారులు వీఆర్ఓ వ్యవస్థను పునరుద్ధరించి, గ్రామాల పరిపాలనను బలోపేతం చేయనున్నట్టు కలెక్టర్ గౌతం తెలిపారు. ఇకపై రైతులు ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా రెవెన్యూ అధికారులు వారింటికే వెళ్లి సేవలు అందించనున్నట్టు తెలిపారు.చట్ట రూపకల్పనలో నిపుణుల చర్చఈ చట్టం రూపకల్పనలో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులతో పాటు నిపుణుల సూచనలు తీసుకున్నట్టు కలెక్టర్ తెలిపారు. ప్రజల సలహాలు, సూచనలకూ చట్టంలో స్థానం కల్పించనున్నామని వెల్లడించారు.

అవగాహనతోనే భూ భారతి చట్టం అమలు "పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు చట్టం పై అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి ఊరిలో ఈ చట్టం వివరాలను ప్రజలంతా తెలుసుకోవాలి. మీరు తెలుసుకున్న విషయాలను ఇతరులకు వివరించాలి" అని కలెక్టర్ కోరారు.

ధరణిలో నష్టపోయినవారికి భూభారతిలో న్యాయం

ధరణి కారణంగా సమస్యలు ఎదుర్కొన్న రైతులకు భూభారతి ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి తెలిపారు. "అప్పటివరకు కోర్టులే ఒకే మార్గంగా ఉన్న పరిస్థితిని మార్చి, తహసీల్దార్ స్థాయి నుంచి సీసీఎల్ఏ వరకు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థను కల్పించడం ద్వారా రైతులకు న్యాయమార్గం అందుబాటులోకి వచ్చింది" అని చెప్పారు.

పాసుబుక్కుల సవరణ %-% సర్వే మ్యాప్ తప్పనిసరి

ఇకపై భూ రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా సర్వే జరిపించి, మ్యాప్ రూపొందించాల్సి ఉంటుందని కీసర రెవెన్యూ డివిసనల్ అధికారి వెంకట ఉపేందర్ రెడ్డి తెలిపారు. సదా బైనామా, పేర్ల మార్పులు, పాత అప్పీల్ కేసుల పరిష్కారం భూభారతిలో వేగవంతంగా జరుగుతుందని వివరించారు.అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో భూముల విషయంలో అమ్మిన,భూముల్లో కూడా పట్టాదారు పాసు పుస్తకాలు తిరిగి పొందడం లాంటి ఎన్నో రకాల చర్యలు వల్ల భూముల విలువలు తగ్గిపోవడం వల్ల ధరలు తగ్గి మంచిగా ఉన్న భూములకు కూడా విలువ తగ్గి మార్కెట్ లో ధర లేకపోవడం లాంటి విషయాలని గుర్తు చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ లు,రైతు సహకార సంఘం చైర్మన్ లు భూ భారతి చట్టం ను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింహులు యాదవ్,పిఏసీఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి,వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు,వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దోడి కోసం తెచ్చింది ధరణి, పేదోడి కోసం వచ్చింది భూ - భారతి...

### ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**బషీరాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):**
పెద్దోడి కోసం తెచ్చింది ధరణి చట్టమని , పేదోడి కోసం తెచ్చింది భూ భారతి చట్టమని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో "భూ భారతి చట్టం"పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తో కలిసి ఆయన పాల్గొన్నారు.అనంతరం 51 మంది లబ్ధిదారులకు రూ. 51,05,916/- విలువగల కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బీఎంఆర్, కలెక్టర్ ప్రతీక్ జైన్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ...ధరణి కేవలం నలుగురి కోసమే చేశారని,తెలంగాణ రైతు బిడ్డలందరు ధరణితో బాధపడ్డారని ఆయన తెలిపారు.ఎలక్షన్స్ లో చెప్పిన మాట ప్రకారం ధరణి తీసేసి, కమిటీ వేసి, మేధావులతో చర్చించి రైతు మేలు కోసం తెచ్చిందే భూ - భారతి చట్టం తెచ్చామన్నారు.భూ సమస్యల పరిష్కరించేందుకు గ్రామాలకు అధికారులు వస్తారని తెలిపారు. గ్రామాలలో రెవెన్యూ అధికారులు ఉంటే భూ సమస్యలు రాకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ చట్టం వల్ల ఏదైనా సమస్యలు ఎదురైతే నేరుగా అధికారులకు చెప్పవచ్చునని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మహిళా విభాగమ అధ్యక్షురాలు శాంతి గోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునీర్ హైమత్, మాణిక్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నరేష్ చౌహన్, పవన్ ఠాకూర్, ఖలీద్, శంకర్ రెడ్డి, నరసింహారెడ్డి, రెవిన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి....

**దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):**



దోమ మండలపరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం స్థానిక నాయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే ,డీసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొకటి అమలు చేస్తుందని, ఉన్నత వర్గాల వారు తిన్నట్లె పేదలకు కూడా సన్నబియ్యం ఇవ్వలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు.అలాగే సన్నరకం వరి పండించిన రైతులకు 500/- బొనస్ ఇస్తున్నామని రైతులు దళారులకు వడ్లు అమ్మి మోసపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో దోమ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,ఎంపీడీవో పి.గ్యామా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సి సిలక్ష్మారెడ్డి,రాములుగౌడ్,బంగ్లాయాదయ్య గౌడ్, శేఖర్, దోమ మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిలో తప్పుల సవరణకు అవకాశం

- భూముల పరిరక్షణకై భూభారతి
- ధరణిలో తీరని సమస్యలు భారతిలో పరిష్కారం
- మే 1 నుండి గ్రామాలలో భూభారతి అవగాహన కార్యక్రమాలు
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి




**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(ఏప్రిల్ 25):ం** భూములపై ఉన్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రక్షణగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ,రాష్ట్ర భూములపై ఉన్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రక్షణగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. భూభారతి పై రైతులకు అవగాహన సదస్సు కల్పించడంలో భాగంగా తాండూరు మండలం అంతారం గ్రామంలో రైతు వేదికలో, భూ భారతి చట్టం ద్వారా భూమి ఎవరిదో సమగ్ర వివరాలతో చట్టం తెచ్చామని భూమి అమ్ముకోవాలన్నా, కొనాలన్నా పూర్తి వివరాలు ఉంటాయని పేర్కొన్నారు. కోర్టుల వరకు పోవాల్సిన అవసరం లేకుండా ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. భవిష్యత్తులో భూ పంచాయతీలు ఉండవని జూన్ 2 నుంచి క్షేత్రస్థాయిలో అమలవుతుందన్నారు. రెవెన్యూ శాఖలో ధరణి ద్వారా ఎలా నష్టం జరిగిందో భూభారతి ద్వారా భూమి వివాదాల్లో ఉన్నట్లయితే పరిష్కారానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురై అన్యాక్రాంతం అయ్యాయని ప్రైవేటు వ్యక్తులు భూమికి యజమాని కానటువంటి వారు భూములు తమవి అని చెప్పి అమ్ముకున్న సందర్భాలు కోకొల్లలు అని పేర్కొన్నారు. ధరణి ద్వారా చాలామంది రైతులకు నష్టం జరిగిందని అలాంటి తప్పు లు జరగకుండా భూభారతి వచ్చిందని దీనిపై రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు. అలాగే భూమి పై అవగాహన ఉన్న వారి సలహాలు సూచనలు కూడా స్వీకరిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ధరణి ఆ నలుగురికి ఉపయోగపడిందని ప్రభుత్వ భూములు రాత్రికి రాత్రి అమ్ముడుపోయాయని, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని కెసిఆర్ కేటీఆర్ కవిత హరీష్ రావులపై మండిపడ్డారు. ధరణి పోస్టల్ ద్వారా దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించగా రైతులు ప్రజలు అనేక ఇబ్బందులు కు గురయ్యారని పేర్కొన్నారు.రైతులు భూభారతి ద్వారా వారి సమస్యలను అధికారులే నేరుగా తమ ఇంటికి వచ్చి తమ భూములను పరిరక్షించి పాసు పుస్తకాలు అందించే విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి పోస్టర్ను ఆవిష్కరించడం జరిగిందని మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.త్వరలోనే గ్రామ అధికారులను నియమిస్తామని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... మే ఒకటి నుండి నుంచి జూన్ రెండు వరకు గ్రామాలలో రైతులకు ప్రజలకు భూ భారతి పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఏప్రిల్ 14న భూభారతి పోర్టల్ ప్రారంభమైందని రికార్డుల్లో సవరణ చేయడానికి ఆప్షన్ కూడా ఉందన్నారు. కోర్టులు ఆశ్రయించి సంవత్సరాల తరబడి తిరిగిన వారు భూభారతి ద్వారా సమస్యను పరిష్కారం చేసుకోవచ్చన్నారు. రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల, తప్పుల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం కల్పించమని రైతులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు గతంలో సరియైన్నా రిజిస్ట్రేషన్ లేకుండా జరిగిన సాదా బైనామాలను క్రమబద్ధీకరించుకోవచ్చని, అంతే కాకుండా వారసత్వ భూముల విషయంలో నెల కొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చ డానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్, డిసిసిబి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేస్త్రి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము, హర్షవర్ధన్ రెడ్డి, రెవిన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్

**16 సూర్య ఇబ్రహీంపట్నం**




ఇబ్రహీంపట్నం మండలం మంగళపల్లిలోని సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఐఈ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్) డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఎంబిటడెడ్, కంప్యూటింగ్, కంట్రోల్ అండ్ ఆటోమేషన్" అనే అంశంపై మొదటి ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఈసీఐఎల్ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ అనిష్ కుమార్ శర్మ, గౌరవ అతిథిగా డాక్టర్ భోజన్న పాసిక్, కీనోట్ స్పీకర్ గా సుమన్ సనం లతో పాటు కళాశాల చైర్మన్ డాక్టర్ రాఘవ వి.చెరబుడ్డి, డైరెక్టర్ డాక్టర్ కె.రామశాస్త్రి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామ్మోహన్ రెడ్డి, డీన్ రీసెర్చ్ డాక్టర్ కే లాల్ కిషోర్, కాన్ఫరెన్స్ చైర్ డాక్టర్ ఎస్.హరివర్ధగిని, కన్వీనర్స్ డాక్టర్ బి.నరేంద్ర, డాక్టర్ డి.శ్యాంప్రసాద్ హాజరై ప్రసంగిస్తూ విద్యార్థులతో మాట్లాడారు .ఈ కాన్ఫరెన్సుకు ప్రపంచవ్యాప్తంగా ఆన్లైన్లో ఆఫ్లైన్లో అవుత్సాహికులు పాల్గొన్నారు.శాస్త్ర సాంకేతిక అంశాలలో అధిక నాణ్యత గల పరిశోధనా పత్రాలను ఎంబిటడెడ్ సిస్టం డిజైన్, రోబోటిక్స్, ఆటోమేషన్, సెన్సార్ నెట్వర్క్, రియల్-టైం సిస్టం లపై ప్రచురణ కోసం ఎంపిక చేశారు. ఈ పరిశోధనా పత్రాలను స్కోపస్ ఇండెక్స్, వెబ్ ఆఫ్ సైన్స్ ఇండెక్స్, మరియు బెంతం సైన్స్ పబ్లిషర్స్ (%ఖూజు%) లతో జతపరుస్తూ ప్రచురణ చేస్తారు.ఇటువంటి మంచి కాన్ఫరెన్స్ లు మన సాంకేతిక భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తూ, అపూర్వమైన వేగంతో అభివృద్ధి చెందిస్తూ, నిపుణులు పరిశోధకులు అభ్యాసకులు, పరిశ్రమ నాయకులను తయారు చేసేందుకు దోహదపడతాయని ముఖ్య అతిథులు తెలిపారు.కాగా ఇంత చక్కటి కాన్ఫరెన్స్ నిర్వహించినందుకు 20 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని ,ఎన్. బి .ఏ(%చీదీూ%) అక్రిడేషన్తో తో ముందుకు నడుస్తున్న ఈఐఈ (ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ ) డిపార్ట్మెంట్ను, అధ్యాపకులను ,విద్యార్థులను ,కళాశాల యాజమాన్యం అభినందించిం

## ఉగ్ర వాదుల దాడి అమానుషం...

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 24):** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గంలో అమాయకులపై ఉగ్రవాదుల దాడి అమానుషమని మైనార్టీ నాయకులు ఎస్ఎం.గౌసన్ అన్నారు. ఉగ్రవాదుల దాడి ఘటనలో అన్ని కోణాల్లో పరిశీలన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనలో సయ్యద్ ఆదిల్ హుస్సేన్ ఉగ్రవాదులతో పోరాడి భారత పర్యాటకులను రక్షించే ప్రయత్నంలో బలైపోయాడన్నారు. మానవతం మరిచి ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. మతాల మధ్య రాజకీయాలు చేయకుండా వాస్తవాలను పరిశీలించి ఉగ్రవాదులను అంతమొందించాలని కోరారు.

# "ఎలక్ట్రిక్ అండ్ హైబ్రిడ్ వెహికల్స్: డిజైన్ ఫండమెంటల్స్" పుస్తక ఆవిష్కరణ చేసిన చైర్మన్ మల్కా కొమరయ్య

**13 సూర్య రంగారెడ్డి**

పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో "ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న డాక్టర్ విశ్వ ప్రకాష్ బాబు, వి. సైదులు, బి.రాజులు రచింపబడిన "ఎలక్ట్రిక్ అండ్ హైబ్రిడ్ వెహికల్స్: డిజైన్ ఫండమెంటల్స్" అనే పుస్తకాన్ని కళాశాల చైర్మన్, టీచర్స్ ఎమ్మెల్సీ అయిన మల్కా కొమరయ్య, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మల్కా నవీన్ కుమార్, డైరెక్టర్ రామ శేషగిరిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బి.రాజు, డీన్ అడ్మినిస్ట్రేటివ్ ఏ.అంబాల శ్రీధర్ , మేనేజ్మెంట్ రిప్రజెంటేటివ్ .రాజేందర్ రెడ్డి ఆవిష్కరించి పుస్తక రచయితల్ని అభినందించారు.తమ కళాశాల ప్రొఫెసర్లు ఈ పుస్తకాన్ని రచించడంపై కళాశాల చైర్మన్ మల్కా కొమరయ్య ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు సమాజానికి ఉపయోగపడే సాంకేతిక అంశాలు, ముఖ్యంగా ఎలక్ట్రికల్ రంగంలో వస్తున్న అధునాతన టెక్నాలజీ అంశాలు ఈ పుస్తకంలో ఉన్నాయని కొనియాడారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆప్షనల్ సబ్జెక్టుగా ఈ పుస్తకం ఉన్నదని రచయితలు తెలిపారు.కాబట్టి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో హెచ్వోడీలు డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ సాయి హరీష్, డాక్టర్ రవి , డాక్టర్ రమ్య, డాక్టర్ శ్రీనివాస్ , నవ్య , ప్రియంవధ ఇతర అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది , విద్యార్థులు పుస్తక రచయితల్ని అభినందించారు.

